03082024-DIS-04_Layout 1 8/3/2024 3:30 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

ఎస్సీ రిజర్వేషన్లలో సరికొత్త అధ్యాయం

చందుపట్ల రమణకుమార్‌రెడ్డి
94404 49392

కులమతాల పేరు మీద రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధం. కానీ, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక రిజర్వేషన్లను కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కాదు. ఈ ప్రాతిపదికన దేశంలో పురుడుపోసుకున్నవే రిజర్వేషన్లు. అణగారిన జాతులకు సమాన విద్యావకాశాల కోసం మొదట ఎలుగెత్తిన దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే. 1882లోనే ఇప్పటి మహారాష్ట్ర ప్రాంతంలో దళితులకు సమాన విద్యావకాశాల కోసం ఆయన ఉద్యమం చేశారు. దాని ఫలితంగానే హంటర్ కమిషన్‌ను లార్డ్ రిప్పన్ నియమించారు.

తర్వాతి కాలంలో 1909లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం మింటో మార్లే కమిషన్‌ను నియమించింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో 1927లో సైమన్ కమిషన్‌ను నియమించి దళిత, గిరిజన, బలహీన వర్గాలకు విద్యా, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల కల్పనకు బాటలు వేసింది. 1932లో వచ్చిన కమ్యూనల్ అవార్డ్, పూనా ఒడంబడికల నేపథ్యంలో దేశంలో మొట్టమొదటిసారిగా దళిత జాతికి ప్రత్యేక శాసనసభా నియోజకవర్గాలు ఏర్పడ్డాయి. దళిత బహుజనులకు సమాన విద్యావకాశాల కోసం మొదట పోరు సలిపింది పూలే అయినప్పటికీ వారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత మాత్రం అగ్రవర్ణానికే చెందిన మహారాజు ఛత్రపతి సాహూ మహారాజ్‌కు దక్కడం విశేషం. 1902లోనే ఆయన కొల్హాపూర్ సంస్థానంలో దళిత, బహుజనులకు 50 శాతం ఉద్యోగాలను కేటాయించారు. సమాన విద్యావకాశాలు కూడా కల్పించారు. తద్వారా దళిత, బహుజనులకు గుర్తింపునిచ్చిన, రిజర్వేషన్లు కేటాయించిన మొదటి వ్యక్తిగా ఆయన పేరుపొందారు. ఆ తర్వాత ఇలాంటి సమానత్వం, రిజర్వేషన్లనే ట్రావెన్‌కోర్ సంస్థానంలో కూడా అమలుపరిచారు.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గదర్శకత్వంలోని రాజ్యాంగ సభ షెడ్యూల్డ్ కులాలు, తెగలుగా అణగారిన వర్గాలను, రక్షించుకోవలసిన జాతులను ఆర్టికల్ 341 కింద ప్రత్యేకంగా పొందుపరిచింది. రాజ్యాంగంలోని షెడ్యూల్ 7 ఆయా జాతులకు రక్షణ కవచం లాంటిది. ఆర్టికల్ 341లో పొందుపరిచిన కులాలు మాత్రమే షెడ్యూల్డ్ కులాలు అని ఆర్టికల్ 366(24) ద్వారా రాజ్యాంగ నిర్మాతలు స్పష్టంగా నిర్వచించారు. ఈ జాబితాలోకి కొత్తగా కులాలను చేర్చడం రాష్ట్రపతికి మాత్రమే సాధ్యం. తొలగించే హక్కు మాత్రం సంపూర్ణంగా భారత పార్లమెంటుకు ఉంటుంది.

షెడ్యూల్డ్ కులాలకు కేటాయించిన రిజర్వేషన్లను జాబితాలోని కులాల మధ్య సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన అంతరాలను దృష్టిలో ఉంచుకుని వర్గీకరించడం రాజ్యాంగ బద్ధమేనా? అనే చర్చ 1994లో హర్యానా ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలను రెండు వర్గాలుగా వర్గీకరించడంతో మొదలైందని చెప్పవచ్చు. 1994లోనే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లు ఆ జాబితాలోని అన్ని కులాలకు సమానంగా అందుతున్నాయా? లేదా ఆయా కులాలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు అందించాల్సిన అవసరం ఉన్నదా? అనే అంశాన్ని పరిశీలించడానికి జస్టిస్ రామచంద్రన్‌రాజు నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ సిఫారసులను ఆమోదిస్తూ 2000లో షెడ్యూల్డ్ కులాలను ఏ, బీ, సీ, డీ అనే నాలుగు వర్గాలుగా విభజిస్తూ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల (రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్) చట్టం, 2000ను అసెంబ్లీలో ఆమోదించింది. ఆ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ కులాలలో ఏ వర్గంలోకి వచ్చేవారికి 1 శాతం రిజర్వేషన్లు, బీ వర్గానికి 7 శాతం, సీ వర్గానికి 6 శాతం, డీ వర్గానికి 1 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా వర్గీకరించారు. ఈ నేపథ్యంలో ఈవీ చిన్నయ్య VS స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మధ్య నడిచిన కేసు అన్ని రాష్ట్రాల రిజర్వేషన్ల చట్టబద్ధతను నిర్ణయించేదిగా మారింది. ఈ క్రమంలో 2006లో పంజాబ్ ప్రభుత్వం.. పంజాబ్ ఎస్సీ, బీసీ (రిజర్వేషన్స్ ఇన్ సర్వీసెస్) చట్టం 2006ను తీసుకొచ్చింది. ఆ చట్టంలోని సెక్షన్ 4(5) ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు కేటాయించిన రిజర్వేషన్లలో 50 శాతం జాబితాలోని వాల్మీకి, మజాబీ సిక్కులకు అందుతాయి. ఈ కేటాయింపులు రాజ్యాంగ విరుద్ధం, రాష్ట్ర ప్రభుత్వానికి ఇలా విభజించే అధికారం లేదంటూ పంజాబ్, హర్యానా హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ కేసును విచారించిన పంజాబ్, హర్యానా హైకోర్టు 29 మార్చి, 2010న సెక్షన్ 4(5) రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చింది. దీంతో పంజాబ్ ప్రభుత్వం సుప్రీం తలుపు తట్టింది. పంజాబ్, హర్యానా హైకోర్టు ఈవీ చిన్నయ్య VS స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకొని వర్గీకరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. ఈ క్రమంలో 2009 నాటి తమిళనాడు ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలలోని కొన్ని వర్గాలకు వర్గీకరణ ద్వారా ప్రత్యేక రిజర్వేషన్లను అందిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన చట్టాన్ని కూడా నాటి మద్రాస్ హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. చిన్నయ్య కేసు విషయంలో ప్రధానంగా చర్చకు వచ్చిన అంశం ఏమంటే.. రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా షెడ్యూల్ 7లో పొందుపరిచిన షెడ్యూల్డ్ కులాల జాబితాలోని వర్గాలకు వర్గీకరణ ప్రాతిపదికన రిజర్వేషన్లు అందించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదనేది. ఈ క్రమంలో వెనుకబడిన తరగతులకు వర్గీకరణ ద్వారా రిజర్వేషన్లను అందించడం రాజ్యాంగ విరుద్ధం కాదంటూ ఇంద్రా సహానీ కేసులో 9 మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు కూడా చర్చకు వచ్చింది. కానీ, ఆ తీర్పు వెనుకబడిన తరగతుల వారికి మాత్రమే వర్తిస్తుందని, షెడ్యూల్డ్ కులాలకు వర్తించదని తిరస్కరించారు.

అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన కేసులను పరిశీలించిన తర్వాత 27ఆగస్టు 2020లో స్టేట్ ఆఫ్ పంజాబ్ VS దవేందర్ సింగ్ కేసును విచారిస్తున్న న్యాయమూర్తులు ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ బెంచ్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఆ బెంచ్ చిన్నయ్య కేసులో ఇచ్చిన తీర్పును పునః పరిశీలించాలని నిర్ణయించారు. అందుకు సుప్రీంకోర్టు ప్రధానంగా నాలుగు కారణాలను చూపింది. వాటిలో మొదటిది.. ఇంద్రా సహానీ కేసులో వెనుకబడిన తరగతులలో వర్గీకరణ సహేతుకమే అంటూ ఇచ్చిన తీర్పు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు ఎందుకు వర్తించదో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చిన్నయ్య కేసులో సహేతుకంగా వివరించలేకపోయింది. రెండోది.. షెడ్యూల్డ్ కులాలలో చేరినవారందరూ సజాతీయ సమూహానికి చెందినవారు కారన్నది సత్యం. వారిలో అత్యంత వెనుకబడిన జాతులకు సహేతుకమైన ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడం, సమాన అవకాశాలు కల్పించాలన్న రాజ్యాంగ స్ఫూర్తికి లోబడే ఉంటుందన్న అంశాన్ని చర్చించలేకపోయింది. మూడోది.. ఆర్టికల్ 16(4)ను అనుసరించి షెడ్యూల్డ్ కులాలలో సమాన ప్రాతినిధ్యం పొందలేకపోతున్న వర్గాలకు వర్గీకరణ ద్వారా ప్రత్యేక రిజర్వేషన్లు రూపొందించే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందన్న అంశాన్ని విస్మరించింది. నాలుగోది.. షెడ్యూల్ 7లో ఉన్న కొన్ని కులాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం ఆర్టికల్ 341లో చేర్చబడిన మిగతా కులాలను విస్మరించడంగా పరిగణించరాదు. క్రీమీలేయర్‌ను షెడ్యూల్డ్ కులాలకు కూడా వర్తింపజేయడం రాష్ట్రపతి ఉత్తర్వులను బలహీనపరచడం ఎంతమాత్రం కాదు. వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కాదన్న అంశాన్ని కూలంకషంగా నాటి తీర్పులో చర్చించలేకపోయారు. చర్చల సందర్భంగా హేమాహేమీలైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. షెడ్యూల్ 7లోని కులాల మధ్య ప్రాధాన్య క్రమాన్ని వర్గీకరణ ద్వారా మార్చే అధికారం రాష్ట్రాలకు ఉందన్నారు. ఈ సందర్భంగా చర్చిస్తూ సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించే ప్రత్యేక అధికారాన్ని రాష్ట్రపతికి అందిస్తూ.. 102వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన ఆర్టికల్ 342ను పరిశీలిస్తే ఆర్టికల్ 341, 342 కూడా ఈ కోవలోకే చెందుతాయన్నది విస్పష్టం. ఇంద్రా సహానీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా జోడించి చూస్తే.. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం ఎంతమాత్రం కాదన్నది స్పష్టమవుతుందని వాదించారు. సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ వాదిస్తూ ఆర్టికల్ 14 కేవలం సమాన అవకాశాలను ఆదేశించడం లేదు, అసమానతలున్న రెండు వర్గాలకు ఒకే విధమైన అవకాశాలివ్వడం కూడా అహేతుకమని నిషేధిస్తున్నదని చెప్పారు. అటార్నీ జనరల్ వెంకటరమణి మాట్లాడుతూ ఒక గ్రూపులో చేర్చబడినంత మాత్రాన అందరూ సజాతీయులు అయిపోరు, అంతరాలు తొలగిపోవని అన్నారు.

ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరిస్తూ.. ఇంద్రా సహానీ కేసులో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు కేవలం బలహీన వర్గాల వర్గీకరణకే పరిమితం కాదు, అది షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు కూడా వర్తిస్తుందని, వర్గీకరణ ఆర్టికల్ 14లోని సమానత్వ సూత్రానికి విరుద్ధం ఎంతమాత్రం కాదని విస్పష్టంగా చెప్పింది. తీర్పును పరిశీలిస్తే.. అర్థమయ్యే ప్రధాన అంశం ఏమిటంటే.. ఆర్టికల్ 341 (1)లో చేర్చబడినంత మాత్రాన అన్ని కులాలు సజాతీయ సమూహాలుగా మారిపోవు. అది కులాలను ప్రత్యేక వర్గంలోకి తేవడానికి ఉద్దేశించింది మాత్రమే. వర్గీకరణ ఆర్టికల్ 341 (2)కు ఎంతమాత్రం విరుద్ధం కాదు. చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే.. షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చబడిన కులాలు సామాజికంగా విభిన్న తరగతులకు చెందినవి. వారందరికీ సరైన అవకాశాలను అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టికల్ 15 (4), 16 (4) అధికరణం కింద అధికారాలను వినియోగించుకోవడం రాజ్యాంగ బద్ధమే అంటూ, ఈవీ చిన్నయ్య VS స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో నాటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. దీంతో షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల ప్రస్థానంలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది.

ఓటమి జాడల బీజేపీ దారి ఎటువైపు?

అనితా సలూజా

ఇటీవల జరిగిన రెండు వరుస ఎన్నికల్లో బీజేపీకి ఎదురుదెబ్బలు తగిలాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించడంలో విఫలమైన ఆ పార్టీ మిత్రపక్షాలపై ఆధారపడాల్సి వచ్చింది. అనంతరం ఏడు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ ఘోర పరాభవాన్ని చవిచూసింది. మొత్తం 13 స్థానాలకు గానూ 10 చోట్ల ఆ పార్టీ ఓడిపోవడం గమనార్హం.

పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లలో గెలుపొందాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నది. కానీ, 2019లో సాధించిన 303 సీట్లను కూడా ఆ పార్టీ అందుకోలేకపోయింది. అంతేకాదు, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కావాల్సిన 272 స్థానాలనూ సాధించలేకపోయింది. 240 సీట్లలో మాత్రమే గెలుపొందిన కమలం పార్టీ మిత్రపక్షాలపై ఆధారపడాల్సి వచ్చింది. మిత్రపక్షాలను కలుపుకొన్నప్పటికీ ఎన్డీయే బలం 300 దాటకపోవడం గమనార్హం.

గతంలో బీజేపీ పార్లమెంటరీ పక్షనేతగా ఎన్నికయ్యాకే ఎన్డీయే పక్షనేతగా మోదీ ఎన్నికయ్యేవారు. కానీ, మొదటిసారిగా బీజేపీ పార్లమెంటరీ పక్షనేతగా కాకుండా నేరుగా ఎన్డీయే పార్లమెంటరీ పక్షనేతగా మోదీ ఎన్నికవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ వరుస పరాభవాల నేపథ్యంలో తమ అసలుసిసలు రాజకీయ ఆయుధమైన కట్టర్ హిందూత్వను తిరిగి తెరపైకి తీసుకొచ్చేందుకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. మరో రెండు నెలల్లో మహారాష్ట్ర, హర్యానా, ఝార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో దాని రాజకీయ ఆవశ్యకత ఆ పార్టీకి బాగా తెలుసు.

ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం పూర్తిగా అంతమైపోయిందని బీజేపీ నమ్మించజూస్తున్నది. ఆ విషయాన్ని ఆ పార్టీ నాయకులు అనేకసార్లు ప్రచారాస్త్రంగా వాడుకున్నారు కూడా. ఈ నేపథ్యంలో ఇటీవలి కాలంలో జమ్మూకశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రదాడులు ఆ పార్టీకి షాకిచ్చాయి. ఈ వివాదాలకు తోడు లోక్‌సభ ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బ యూపీ బీజేపీలో తీవ్ర దుమారాన్ని రేపింది. ప్రభుత్వం కంటే ఆర్గనైజేషన్ పెద్దదని పేర్కొన్న యూపీ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య.. సమస్యను పరిష్కరించేందుకు పార్టీ కేంద్ర నాయకత్వం ముందుకురావాలని ఒత్తిడి చేశారు. దీంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా యూపీ బీజేపీలో చెలరేగిన మంటలను అదుపు చేసేందుకు రంగంలోకి దిగారు.

తన రాజకీయ అదృష్టాన్ని మలుపు తిప్పేందుకు తిరిగి కట్టర్ హిందూత్వ వైపు మళ్లాలని ఆ పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెరుగుతున్నది. అందుకు సంబంధించిన అనేక సూచనలు ప్రస్తుతం అకస్మాత్తుగా తెరపైకి వచ్చాయి. హిందూత్వ ఎజెండాకు మళ్లీ జీవం పోసేందుకు సహాయపడే అనేక ఎత్తుగడలు దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. మటన్, మచ్లీ, ముజ్రా, మంగళ సూత్రం.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను లాక్కొని ముస్లింలకు కేటాయిస్తారని ప్రచారం చేసినప్పటికీ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఆశించిన స్థాయిలో ఫలితాలను సాధించలేకపోయింది. దీంతో సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్త ఎత్తుగడలు తప్పనిసరిగా మారాయి.

'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదాన్ని పక్కన పెట్టి.. దాని స్థానంలో 'జో హమారే సాథ్, హమ్ ఉన్‌కే సాథ్' అనే కొత్త నినాదాన్ని తీసుకురావాలని పశ్చిమ బెంగాల్ బీజేపీ నేత సువేందు అధికారి ఇటీవల పిలుపునిచ్చారు. బెంగాల్‌లో 2019లో 18 ఎంపీ స్థానాలను గెల్చుకున్న బీజేపీ 2024లో 12 స్థానాలకు పడిపోయిన నేపథ్యంలో టీఎంసీ వెనకున్న ముస్లింల ఏకీకరణే రాష్ట్రంలో తమ పార్టీ ఓటమికి కారణమని సువేందు ఆరోపించారు. మరోవైపు అస్సోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తమ రాష్ట్ర జనాభాలో వస్తున్న మార్పుల గురించిన అంశాన్ని లేవనెత్తారు. ఆ రాష్ట్రంలో ప్రతి పదేండ్లకు ముస్లిం జనాభా 30 శాతం పెరుగుతున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం అస్సోంలో ముస్లింల జనాభా 40 శాతంగా ఉన్నదని, 2041 నాటికి అస్సోం ముస్లిం మెజారిటీ రాష్ట్రంగా మారుతుందని హిమంత ఆరోపించారు. దేశంలో జమ్మూకశ్మీర్ తర్వాత ముస్లింల జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా అస్సోం అవతరిస్తుందని ఆరోపించడం ద్వారా ముస్లిం వ్యతిరేక భావనను మరింతగా రెచ్చగొట్టాలని ఆయన చూస్తున్నారు.

> **అదేవిధంగా శ్రావణ మాసం సందర్భంగా జరిగే కన్వర్ యాత్ర మార్గంలోని దుకాణాల యజమానులు తమ పేర్లను ప్రదర్శించాలనే మరో వివాదం తెరపైకి వచ్చింది. మతపరమైన విభజనను మరింతగా పెంచేందుకు ఇది దాలితీసింది. ఈ వివాదానికి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ముగింపు పలికిన వెంటనే ఉత్తరాఖండ్‌లో ఇలాంటి వివాదమే తెరపైకి వచ్చింది.**

2023లో కర్ణాటకలో వలె గతంలోనూ కొన్ని రాష్ట్రాల ఎన్నికల్లో హిందూత్వ వ్యూహం ఫలించలేదు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేళ హిజాబ్‌పై నిషేధం, ముస్లింలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ల రద్దు వంటి అంశాలు ఓట్లు రాబట్టడంలో విఫలమయ్యాయి. 2023లో జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఓటర్లను తమవైపు తిప్పుకోవడంలో బీజేపీ సఫలమైంది. ఇప్పుడు మహారాష్ట్ర, హర్యానా వంటి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేకతను తిప్పికొట్టేందుకు బీజేపీకి ఉన్న ఏకైక ఆశ హిందూత్వ కార్డు మాత్రమే. 2019తో పోలిస్తే మహారాష్ట్రలో 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీని కంగు తినిపించాయనే చెప్పాలి. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 48 స్థానాలకు గానూ 41 సీట్లను బీజేపీ గెల్చుకోగా.. తాజా ఎన్నికల్లో ఇండియా కూటమి 30 స్థానాలను కైవసం చేసుకున్నది. మహారాష్ట్రలో ఓట్ల శాతంలో వ్యత్యాసం చాలా తక్కువగా ఉన్నది. సార్వత్రిక ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి 44.92 శాతం ఓట్లు రాగా.. అధికార మహాయుతి కూటమికి 43.54 శాతం ఓట్లు పోలయ్యాయి. హిందూత్వ కార్డు గనుక పనిచేస్తే.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమిపై తమ విజయం సాధ్యమేనని బీజేపీ లెక్కలు వేసుకుంటున్నది.

రాజ్ ఠాక్రే నేతృత్వంలోని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) 288 స్థానాలకు గాను 250 చోట్ల పోటీ చేయాలని యోచిస్తున్నట్టు సమాచారం. అదే గనుక జరిగితే ఎన్డీయే ఓట్లపై నేరుగా ప్రభావం పడుతుంది. ఈ పరిస్థితుల్లో హిందూత్వ కార్డును ఉపయోగించడం ద్వారా మాత్రమే రాజ్ ఠాక్రే పార్టీని సమర్థవంతంగా ఎదుర్కోగలమని బీజేపీ భావిస్తున్నది. హర్యానాలో గత పదేండ్లుగా అధికారాన్ని అనుభవిస్తున్న బీజేపీ ఆ రాష్ట్రంలో బలహీనంగా ఉన్నది. ఆ రాష్ట్రంలో బీజేపీ ఆధారపడేది కూడా హిందూత్వ కార్డు మీదనే.

హిందూత్వ ఒక్కటే అధికార పార్టీ ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపగలదని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అంతేకాదు, హిందూత్వ మాత్రమే బీజేపీ క్యాడర్‌లో నూతనోత్తేజాన్ని తీసుకురావడంతో పాటు ఓటు బ్యాంకును ఏకీకృతం చేస్తుందని వారు నమ్ముతున్నారు. కులగణనతో పాటు దళితులు, ఆదివాసీలు, ఓబీసీలకు రిజర్వేషన్ల పెంపు తదితర హిందువుల మధ్య చీలికలను సృష్టించే ప్రతిపక్ష నేత రాహుల్ ఎత్తుగడలను హిందూత్వ ద్వారా మాత్రమే సమర్థవంతంగా ఎదుర్కోగలమనేది వారి విశ్వాసం.

వివిధ కులాలు, వర్గాలను ఏకం చేసే శక్తి హిందూత్వకు ఉందని, గత పదేండ్లుగా చేసినట్టుగా హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు హిందూత్వ తమకు సాయపడుతుందని బీజేపీ అంచనా వేస్తున్నది. ఈ పరిస్థితుల్లో రానున్న ఎన్నికలను ఆ పార్టీ ఎలా ఎదుర్కొంటుందన్నది ఆసక్తికరం. మళ్లీ కట్టర్ హిందూత్వ వైపు మళ్లుతుందా, లేదా? అనేది కాలమే చెప్పాలి. అయితే ఝార్ఖండ్‌లో గెలవడంతో పాటు మహారాష్ట్ర, హర్యానాల్లో తిరిగి అధికారాన్ని నిలుపుకోవాలంటే మాత్రం హిందూత్వ మాత్రమే బీజేపీకి కనిపిస్తున్న ఏకైక మార్గం.

(వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్టు)



ఓట్లలో ఈ తేడా ఎందుకు!

దేశంలోని బ్యాంకుల్లో పనిదినం చివరలో అకౌంట్లను ట్యాలీ చేస్తారు. ఒక్క రూపాయి కూడా వ్యత్యాసం లేకుండా లెక్కగడతారు. ఎన్నికల ప్రక్రియ కూడా అంతే. ఒక్క ఓటు తేడా ఉన్నా దాని గురించి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. వివిధ సంస్థలు నివేదించిన ఓట్ల శాతం వ్యత్యాసాలపై మౌనం వహించే విచక్షణ ఎన్నికల సంఘానికి లేదు. మౌనం వహించడం బాధ్యతారాహిత్యమే.

- ఎస్‌వై ఖురైషీ,
మాజీ చీఫ్ ఎన్నికల కమిషనర్

ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన అనేక ప్రయోజనాలను కాంగ్రెస్ 'తమవి'గా చెప్పుకొంటున్నదని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రమోషన్లు పొందిన ఉద్యోగులతో సీఎం రేవంత్‌రెడ్డి సభ సందర్భంగా హరీశ్‌రావు, దేశపతి శ్రీనివాస్ ఆయనకు బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖ యథాతథంగా...

మెరుగైన పీఆర్సీ ఎప్పుడిస్తారు?

ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారికి...

పదోన్నతి పొందిన వేలమంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో మీరు ముఖాముఖి నిర్వహిస్తున్నందుకు అభినందనలు. కానీ, రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 'తమవి' అని చెప్పుకొంటున్న కొన్ని అంశాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలే కావడం వల్ల వాస్తవాలు అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో, అదే విధంగా అమలు చేయవలసిన మీ హామీలతో పాటు వెంటనే పరిష్కరించవలసిన సమస్యలను గుర్తుచేయడానికి, విద్యారంగ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఈ లేఖ రాస్తున్నాం.

- 2017లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రపంచ తెలుగు మహాసభలలో ఇచ్చిన హామీ మేరకే 10,468 పండిత, పీఈటీ పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నిర కాల అనుమతులు ఇచ్చింది. మీరు నిర్వహిస్తున్న సభలో సింహభాగం వారే కావడం గమనించాల్సిందిగా సూచిస్తున్నాం.
- గత బీఆర్ఎస్ ప్రభుత్వమే భాషా పండితులకు, పీఈటీలకు అడ్డంకిగా ఉన్న సర్వీస్ రూల్స్ 11, 12లను మార్చి కొత్తగా 2, 3, 9, 10 జీవోలను అనుమతించింది.
- 2023 సెప్టెంబర్ 18న కాళేశ్వరం జోన్ 1లో మా ప్రభుత్వమే 1,050 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ ప్రమోషన్లనూ ఇచ్చింది.
- ప్రాథమిక పాఠశాలలకు గానూ మా ప్రభుత్వం 10,000 ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేస్తే ఇప్పటి వరకు పాఠశాలలకు కేటాయించలేదు. వెంటనే కేటాయించి ఎస్జీటీలకు ప్రమోషన్లు ఇవ్వాలి.
- ప్రస్తుత ఉపాధ్యాయుల పదోన్నతులకు, బదిలీలకు కూడా గత ప్రభుత్వమే సెప్టెంబర్ నెలలో లాంఛనాలు పూర్తిచేసింది.

వేలాది మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ముఖాముఖిలో మీరు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఈ కింది హామీలపై స్పష్టమైన విధానపరమైన నిర్ణయాలు వెలువరించి, ఆదేశాలివ్వాలని ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నది.

1. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి పర్యాయం 43 శాతం, రెండో పర్యాయం 30 శాతం ఫిట్‌మెంట్‌ను కల్పించింది. కరోనాతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైనా 30 శాతం పీఆర్సీ ప్రకటించి కేసీఆర్ గారు ఉపాధ్యాయ, ఉద్యోగుల పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. మీరు ఎన్నికల సభలలో మాట్లాడుతూ కేసీఆర్ గారు ప్రకటించిన దానికన్నా గొప్పగా పీఆర్సీని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కర్ణాటకలో ఇప్పటికే పీఆర్సీ అమలులోకి వచ్చింది. మరి తెలంగాణలో మీరు ఇచ్చిన మాట ప్రకారం మరింత మెరుగైన పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారో విస్పష్టంగా ప్రకటించాలి. మీరు, మీ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెండింగ్‌లో ఉన్న కనీసం 4 డీఏలను ఎప్పుడు అనుమతిస్తారో చెప్పాలి.
2. న్యూ పెన్షన్ స్కీం స్థానంలో ఓల్డ్ పెన్షన్ స్కీంను ఎప్పటినుంచి అమలుచేస్తారో ప్రకటించాలి.
3. సర్వశిక్షా అభియాన్